www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 10 మే 2024
8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

అధికారంలోకి వస్తే 'అన్నమయ్య'ను పూర్తి చేస్తాం

రాజంపేటకు వైద్య కళాశాల
కోడూరు వరకు గాలేరు-నగరి పనులు
59 నెలల పాలనలో ఇంటింటికీ సంక్షేమం
సిద్ధం సభలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజలకు అభివాదం తెలియజేస్తున్న జగన్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వరదలకు పూర్తిగా కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టును పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం రాజంపేటలో సిద్ధం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛ ప్రాజెక్టు ఇప్పటికే 90 శాతం పూర్తయిందని తెలిపారు. తాము మరల అధికారంలోకి రాగానే గాలేరు-నగరి ప్రాజెక్టును రైల్వేకోడూరు వరకు తీసుకొస్తామన్నారు. టిడిపి, జనసేన, బిజెపిలవి పెత్తందారుల కూటమి అని, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తన 14 ఏళ్ల ముఖ్యమంత్రి పదవీ కాలంలో ప్రజలకు చేసింది శూన్యమని పేర్కొన్నారు. అధికారంలోకి రావడానికి బాబు ఎన్ని అబద్ధాలైనా చెబుతాడని, ఆయనో మాయగాడని, 2014లో ముఖ్యమైన హామీలతో కూడిన కరపత్రాలుపై బాబు సంతకం చేసి ప్రజలను నమ్మించి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రాయచోటి జిల్లా కేంద్రంగా ఉంచుతూనే మదనపల్లి, రాజంపేటలను జిల్లా కేంద్రాలు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు బూటకపు మాటలు ప్రజలు విశ్వసించరని పేర్కొన్నారు. 59 నెలల పారిపాలనలో వివక్షకు తావు లేకుండా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా సుపరిపాలన అందించామని తెలిపారు. ఈ సంక్షేమం ఇలానే కొనసాగాలంటే తమకు మళ్లీ అధికారం ఇచ్చి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. పేదల ఇంగ్లీష్ మీడియం చదువులను చంద్రబాబు ఓర్చుకోలేకపోయారని ఆరోపించారు. ఇంగ్లీషు మీడియం చదువులను వ్యతిరేకించినవారు తమ పిల్లలను ఏ పాఠశాలలో 2లో

బహిరంగ సభలో మాట్లాడుతున్న వైఎస్.జగన్

ప్రజలు న్యాయం వైపు నిలబడాలి

- పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల

ప్రజలకు అభివాదం తెలియజేస్తున్న వైఎస్.షర్మిల

ప్రజాశక్తి-వేంపల్లె/లింగాల/పులివెందుల టౌన్

సార్వత్రిక ఎన్నికల్లో న్యాయం వైపు కడప ప్రజలు నిలబడాలని పిసిసి ఛీఫ్, కడప కాంగ్రెసు ఎంపీ అభ్యర్థి షర్మిల అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని పాములూరు, అమ్మగారిపల్లె, అలవలపాడు గ్రామాలో వివేకా కుమార్తె సునీతా రెడ్డి, పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో షర్మిలకు బ్రహ్మరథం పట్టారు. రోడ్డుపైకి మహిళాలు పెద్ద ఎత్తున షర్మిలను చూడడానికి తరలి రావడంతో ఆమె వాహనం దిగి ప్రతి ఒక్కరిని ఆప్యా యంగా పలకరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచం మొత్తం కడప ఎన్నికల వైపు చూస్తున్నట్లు చెప్పారు. కడపలో న్యాయం గెలిస్తుందా, నేరం గెలుస్తోందా అనే దానిపై ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారని చెప్పారు. కడప ప్రజలు న్యాయాన్ని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఒక వైపు వైఎస్ఆర్ బిడ్డ మరో వైపు వివేకా హత్య నిందితుడు పోటీలో ఉన్నట్లు పేర్కొన్నారు. అవినాష్‌రెడ్డి పదేళ్లు ఎంపీగా ఉన్నా కడప స్టీల్ గురించి పట్టించు కోలేదని చెప్పారు. కడప స్టీల్ వైఎస్ఆర్ కల అన్నారు. వివేకాకు కొడుకులు లేరని జగన్‌ను సొంత కొడుకులా చూశారని పేర్కొన్నారు. తండ్రి తర్వాత వివేకా తండ్రి అంతటి వాడని చెప్పారు. అలాంటి బాబాయిని చంపితే హంతకులను కొడుకే కాపాడుతున్నారని చెప్పారు. సిబిఐ కర్నూల్‌లో అవినాష్‌రెడ్డి అరెస్టు చేయాలని చూస్తే జగన్ కాపాడారని పేర్కొన్నారు. ఇది అన్యాయం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల కోసం ఇచ్చిన ఒక్క హామీ నెరవే రలేదని చెప్పారు. ఒకప్పుడు తాను అన్న జగన్ కోసం ఇళ్లు, వాకిలి, పిల్లలను వదిలి పెట్టి 3200 కిలోమీటర్ల పాదయాత్ర చేశానని చెప్పారు. ఇప్పుడు న్యాయం కోసం నిలబడ్డానని చెప్పారు. అనంతరం వివేకా కుమార్తె సునీతారెడ్డి మాట్లాడుతూ వివేకాను దారుణంగా హత్య చేశారని చెప్పారు. న్యాయం కోసం పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోరాటంలో కోర్టు తీర్పు చాలా ఆలస్యం అవ్వొచ్చు కాని ప్రజా తీర్పు చాలా పెద్దది అన్నారు. ప్రజా తీర్పు కోసం షర్మిల ఎంపీగా పోటీ చేస్తున్నారని, న్యాయం నిలబడ్డారని, కాబట్టి ప్రజలందరూ ఆమెను ఆశ్వీర్వదించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో వివేకా బావమర్ది శివప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ధృవకుమార్ 2లో

వేంపల్లె : షర్మిలను ఆశీర్వదిస్తున్న మహిళ

పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

-అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి -రాయచోటి

ఈనెల 13న నిర్వహించబోయే సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పోలింగ్ నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని 85 శాతం పైగా పోలింగ్ నిర్వహించేందుకు ఓటర్లు ముందుకు రావాలన్నారు. ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ హోమ్ ఓటింగ్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశామని వివరించారు. ఇవిఎం స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం సిసిటివి పర్యవేక్షణ విద్యుత్ సరఫరా ఉండేటట్లు చర్యలు తీసుకున్నామన్నారు. ఈనెల 10 నుంచి 72 గంటలకు ప్రోటోకాల్ ప్రారంభమవుతుందని, అన్ని చెక్‌పోస్టులు సందర్శించి డబ్బు, మద్యం అక్రమ రవాణాపై ఉక్కుపాం మోపుతామన్నారు. రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి పక్కగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కౌంటింగ్ సరళి సిసి టివి కెమెరా 2లో

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

నేడు కడపలో జగన్ సిద్ధం సభ

ప్రజాశక్తి- కడప అర్బన్

వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఈ నెల 10న నగరంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం కడప నగరంలో ముఖ్యమంత్రి నిర్వహించనున్న సభా స్థలిని పరిశీలించారు. హెలిప్యాడ్, సెవెన్ రోడ్స్ కూడలి, టవర్ క్లాక్ ప్రాంతాలను పరిశీలించి ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన బందోబస్త్ ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదే శించారు. నిరంతరం అప్రమత్తంగా ఉం టూ విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్ర మంలో ఎఆర్ అదనపు ఎస్‌పి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి సిద్ధార్థ్‌కౌశల్

ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తున్న వైఎస్.షర్మిల

ప్రజలు న్యాయం వైపు..

(మొదటిపేజీ తరువాయి) రెడ్డి, కాంగ్రెసు నాయకులు పాల్గొన్నారు. **కొంగుచాచి అడుగుతున్నాం..**

లింగాల : వైఎస్. రాజశేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డి కుమార్తెలమైన తాము కొంగుచాచి అడుగుతున్నాం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్. షర్మిల, సునీత మండల ప్రజలను అభ్యర్థించారు. మండలంలోని పార్నపల్లి కోమనూతల ఇగుపల్లి దిగువపల్లి మురారి చింతల గుణకణపల్లి తదితర గ్రామాల్లో రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ న్యాయానికి, అవినీతికి జరుగుతున్న యుద్ధంలో ప్రజలు న్యాయాన్ని గెలిపించాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 30 ఏళ్లు సేవ చేశారని, వివేకా కూడా ఎన్నో మంచి పనులుచేశారని తెలిపారు. వివేకా హంతకులకు జగన్ టికెట్ ఇచ్చారని, ఐదేళు గడిచినా ఇంతవరకు ఎలాంటి న్యాయం జరగలేదని వాపోయారు. పైగా జగన్ వివేకా హంతకులను కాపాడుతూ వసున్నారని పేర్కొన్నారు. ఇది ధర్మమా.. న్యాయమా, అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రోడ్ షో షర్మిల భర్త బ్రదర్ అనిల్, తులసిరెడ్డి, శివప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణకు..

(మొదటిపేజీ తరువాయి) పర్యవేక్షణలో సాగుతుందని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మే 11న సాయంత్రం 6 గంటలకు ప్రచార కార్యక్రమాలు పూర్తిగా నిలిపేయాలన్నారు. సాయంత్రం 6 తర్వాత ఎటువంటి ప్రచారం నిర్వహించరాదని సూచించారు. మే 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారన్నారు. ఆరు గంటల వరకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తామన్నారు. వివిధ పార్టీల ఏజెంట్లు ఉదయం 5.30 గంటలకే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. జిల్లాలో 80 శాతం పైగా పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని, ఓటర్లు తమ వంతు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకుని ఎటువంటి గొడవలకు తావు లేకుండా ఓటు వేసి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే..

(మొదటిపేజీ తరువాయి) చదివిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కలిగించామని, ఆరవ తరగతిలో డిజిటల్ బోధన, ఎనిమిదవ తరగతిలో ట్యాబులు, మూడవ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు, విద్యా కానుక, గోరుముద్ద, అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలతో పేదల పెద్ద చదువుల కోసం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని తెలిపారు. మహిళా సాధికారత కోసం ఆసరా, సున్నా వడ్డీ పథకం వైయస్సార్ చేయూత, కాపు, ఈబిసి నేస్తాలు వంటి పథకాలు ఇవ్వడంతో పాటు మహిళల రక్షణ కోసం మహిళా పోలీసు, దిశా యాప్ ఏర్పాటు చేసి అక్క చెల్లెమ్మల అభ్యున్నతి కోసం వైసిపి పాటుపడిందని తెలిపారు. రాష్ట్రంలో గూడులేని పేదలే ఉండకూడదన్న సత్సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేయించి అందించామని పేర్కొన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, పగటి పూట 9 గంటలు ఉచిత విద్యుత్తు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. స్వయం ఉపాధికి వైయస్సార్ వాహన మిత్ర, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, లా నేస్తం ఇచ్చామని, పేదవారి వైద్యం కోసం ఆరోగ్యశ్రీ రూ 25 లక్షలకు పెంచామని, శాస్త్ర చికిత్స చేయించుకున్న తర్వాత కూడా ఆరోగ్య ఆసరా ఇస్తున్నామని, విలేజ్ క్లినిక్‌లు, ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ ద్వారా గ్రామస్థాయిలోనే ప్రజలకు వైద్యం అందిస్తూ వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని అన్నారు. 600 రకాల పౌర సేవలు అందించే సచివాలయాలు ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారు

- కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్‌ఖాన్

ప్రజాశక్తి - కడప

దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సానుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయని, ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్ ఖాన్ అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందని స్పష్టం చేశారు. గురువారం మధ్యాహ్నం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి తప్పక అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రాగానే మొట్టమొదటి సంతకం ప్రత్యేక హోదా పైనే చేస్తారని చెప్పారు. మోడీ హటావో ...కాంగ్రెస్‌కు బిటావో అన్న నినాదంతో ప్రజలు ఉన్నారని చెప్పారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో కడప కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలను హస్తం గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 11న రాహుల్‌గాంధీ కడపకు వస్తున్నారని అన్నారు. ఉదయం కడప విమానాశ్రయం నుంచి బిల్టప్ సర్కిల్ వద్ద గల పుత్త ఎస్టేట్ వరకు రోడ్ షో నిర్వహిస్తారన్నారు అనంతరం అక్కడ భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు హాజరై జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి మాట్లాడుతూ రాబోవు కాలం కాంగ్రెస్ పార్టీదే అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, ఎం.పీ. సురేష్, మామిళ్ళ బాబు, నాయకులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న అఫ్జల్‌ఖాన్

ఉపాధి కూలీలకు ఓటుపై అవగాహన

కడప అర్బన్ : మన జీవితాలు బాగుపడాలంటే మనమంతా ఓటు వేసి మంచి నాయకుల్ని ఎన్నుకుందామని యోగి వేమన విశ్వవిద్యాలయం వాలంటీర్లు గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్-9 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ చుట్టుపక్కల ప్రాంతమైన నానపాడు, ఎర్లపల్లె, మిట్టమీద పల్లె ప్రజలు గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమై ఉండగా వారిని వెళ్లి కలిశారు. ఈనెల 13న ప్రతి గ్రామంలో పోలింగ్ కేంద్రాలుంటాయని, 18 ఏళ్ల పైబడిన వారంతా కచ్చితంగా ఓటు వేయాలని కోరారు. అందరూ ఓటు వేయడం ద్వారా మంచి నేతలు మన పాలకుల అవతారని తద్వారా మన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా ఓటు వేయాలని పేర్కొన్నారు.

స్వధార్ గృహాన్ని సందర్శించిన జడ్జి

ప్రజాశక్తి - కడప

సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ గురువారం కడప నగరంలోని స్వదార్ గృహాలు, వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించారు. స్వదర్ గృహాలలో ఉన్న వారితో మాట్లాడారు. వారి జీవన స్థితిగతులు, ఆహారం, మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయొచ్చన్నారు. రిజిస్టర్‌లను, పరిసరాలను పరిశీలించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలు అంశాలపై అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో స్వదర్ గృహాల నిర్వాహకులు, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, స్వదర్ గృహాలలో ఉన్న వారు పాల్గొన్నారు.

వైసిపి తప్పుడు ప్రచారాన్ని

ప్రజలు నమ్మరు : టిడిపి

ప్రజాశక్తి- కడప అర్బన్

రాష్ట్రంలో వైసిపి నాయకులు టిడిపిపై చేస్తున్న ప్రచారం ప్రజలు నమ్మరని, తిరిగి టిడిపికి పట్టం కట్టనున్నారని తెలుగుదేశం పార్టీ కడప నగర మాజీ మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ అన్నారు. గురువారం వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్‌డిఎ కూటమిలో పనిచేసినప్పుడు ముస్లిము అనేక మేలు చేసే పథకాలు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందన్నారు. అలాంటి చం ద్రబాబుపై బిజెపితో కలిస్తే ముస్లిములకుఅన్యాయం జరుగుతుందని, ద్రోహం చేసినవాడని ప్రచారం చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం లోనే ముస్లిములపై అనేక చోట్ల దాడులు జరిగాయని అన్నారు. ముస్లిముల మజీద్ ఆక్రమించిన వారిపై కేసులు పెట్టిన ఘనత వైసిపి మైనార్టీ నాయకుడు అంజాద్ బాషా అన్నారు. నగరంలో ఒక మైనార్టీ నాయకుడు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉంటూ ఒక మైనార్టీ పైనే కేసులు పెట్టించడం దుర్మార్గపు చర్య అన్నారు. కడపలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడున్నదని తెలిపారు. కడపలో రౌడీ రాజ్యం వెళుతుందని కట్టడి చేసేది మాధవి మాత్రమే అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇమ్రాన్

జగన్‌కు ఓటు వేసే ముందు ఆలోచించాలి

కడప అర్బన్ : జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచించాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు పేర్కొన్నారు. గురువారం నగర తెలుగు యువత అధ్యక్షుడు మేకల వెంకటేష్ యాదవ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా మత్తుకు బానిసలను చేశారని తెలిపారు. మూడు రాజధానుల పేరుతో అమరావతి రాజధాని నిర్మాణం ఆపేశారని చెప్పారు. ఆరోగ్యశ్రీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు నిలుపుదల చేశారని పేర్కొన్నారు. ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్ నిధులు దుర్వినియోగం చేశారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు నిర్లక్ష్యం, ఉద్యోగులపై రాజద్రోహం చట్టం అమలు చేయడం, ఇలా అన్ని రకాలుగా రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. చెప్పారు. టిడిపి కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవికి ఓటు వేయాలన్నారు.

మార్పు కావాలంటే సైకిల్ రావాలి

వల్లూరు : కమలాపురం నియోజకవర్గంలోని వల్లూరు మండలంలో గణేష్‌పురం నుంచి గాంధీ సర్కిల్ వరకు గురువారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి తెలుగుదేశం టిడిపి అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి పాల్గొన్నారు. వీరికి టిడిపి అభిమానులు క్రేన్ సహాయంతో భారీ గజమాలతో స్వాగతం పలికారు. బహి రంగ సభలో పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇంతమంది జనాలు తమ కోసం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో నడవాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించడం ద్వారా సాధ్యమవుతుంది. నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.

Format C-1

(For Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **E V SURESH BABU alias E L V SURESH BABU**, D.No. 16/302, Nadimpalli, Proddatur.

Name of Political Party : **JAATHIA CHETHI VRUTHULA IKYA VEDIKA PARTY**

Name of Election : **LEGISLATIVE ASSEMBLY OF A.P. GENERAL ELECTION - 2024**

Name of Constituency : 132 - Proddatur Assembly Constituency

I, E V Suresh Babu alias E L V Suresh Babu, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

S.No.	Name of Court	Case No and Dated	Status of Case(s)	Section (s) of acts concerned and brief description of offence(s)
1	2-IV Addl. District Judge, Tirupathi	FIR No. 29/ 2019, Women P.S. Tirupathi SC. Spl. 56/2021	Charge Sheet filed and consider-ation of charges	498A, 506, 3,4 DPA, 3(1) SC ST POA Act. Abused the complainant in the name of caste and lived her in the parent's house by demanding additional dowry.

(B) Details about cases of conviction for criminal offences

S. No.	Name of Court& date(s) of Order(s)	Description of Offence(s)& Punishment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

E V SURESH BABU alias ELV SURESH BABU, S/o E.V.Nagaseshaiah

D.No. 16/302, Nadimpalli, Proddatur.

ఆరోగ్య పరీక్షలతో సురక్షిత మాతృత్వం సాధ్యం : డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కలకడ

ఆరోగ్య పరీక్షలతో సురక్ష మాతృత్వం సాధ్యమని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.వి. కిషోర్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.గర్భిణులకు మేలైన ఆరోగ్యానికి, శిశువు ఎదుగుదలకు ఆరోగ్య పరీక్షలు తప్పక చేయించుకోవాలని సూచించారు. .ప్రతీ మహిళకు కాన్పు పునర్జన్మ అని మెరుగైన ఆరోగ్య సేవలు అందిపుచ్చుకుని ప్రతి గర్భిణి సురక్షిత మాతృత్వం అలవర్చుకోవాలి అన్నారు. బరువు, ఎత్తు, అధికరక్తపోటు, మూత్ర, రక్త, పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. అవరమైన వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్, కాల్షియమ్, అల్బెండా జోల్ మాత్రలు పంపిణీ చేసి,ఆసుపత్రిలో కాన్పు ఆవశ్యకతను గూర్చి సూచన సలహాలు ఇచ్చా రు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జి.జయరామయ్య, పిహెచ్ఎన్ సుబ్బరత్న, పర్యవేక్షకులు యం.వెంకటేశ్వరరావు, బండి రెడ్డెమ్మ, ఎఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు జె. భారతమ్మ ఆరోగ్య కార్యాకర్తలు పాల్గొన్నారు.

గర్భిణిని పరీక్షిస్తున్న డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి

PUBLIC NOTICE

ANDHRA PRADESH BRAHMIN CO-OPERATIVE CREDIT SOCIETY LTD
REGD. No. ABC-CS/006/2015
H.O. : ABCCS, Endowment Commissionerate Campus, Gollapudi, Vijayawada -521225, Ph. 0866-6650307
B.O.: ABCCS, No.5/270,Brahmin Street,Kadapa – 516001, Ph.0877-222666

ఈ ప్రకటనలోనివారి తాలూకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తులకు సొసైటీ నందుతనఖా పెట్టి సొసైటీ నుంచి ఇంటి తనఖా అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్తుల తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు లిఖితపూర్వకంగా అభ్యంతరములను రిజిస్టర్డు పోస్టు విత్ అక్నాలెడ్జ్మెంట్ ద్వారా సొసైటికి తెలియపరచవలసిందిగా కోరుతున్నాము.

వ. నెం	పేరు	స్థిరాస్తి వివరములు
1	Sri Koratamaddi Siva Jyothi alias Koratamaddi Jyothi , GL No:89723 W/o Koratamaddi Lakshmi Narasimha Prasad Mobile No:8341519568 / 9949327930 / 8121846503	The property an Extent of 258.5 Sq.Yds of house site along within RCC roofed residential ground Floor building therein, at RS No.315/2, Door No:1/43, Asst No:1124009936, Revenue Ward No:1, Kanneluru, Gayathri Nagar, Near RCM Church, Jammalamadugu,YSR Kadapa(D)-516434 , Value-Rs.46.70 Lakhs

KADAPA
09.05.2023

సం/- ఎ.జ్యోత్స్న
మేనేజర్
Mobile No-9281029470/7013443371

సంక్షేమ పాలన అందిస్తాం :'మండిపల్లి'

ప్రజాశక్తి-రాయచోటి

టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే సంక్షేమ పాలన అందిస్తారని రాయచోటి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని అబ్బవరం, దిగుఅబ్బవరం, దళితవాడ, ఇందుకూరుపల్లె, దిగువపల్లె, కమ్మ పల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ టిడిపిని గెలిపించాలని అభ్యర్థించారు. టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు, విద్యార్థులకు, రైతులకు, యువతకు మేలు జరుగుతుందని అన్నారు. అవినీతిలేని పాలన చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ట్యాంకర్ ఢీకొని ఇద్దరు మృతి

ప్రజాశక్తి-మదనపల్లి

నీళ్ల ట్యాంకర్ ఢీకొని ఇద్దరు మృతి చెందిన సంఘటన మందనపల్లిలో చోటు చేసుకుంది. స్థానిక నీరుగట్టి వారి పల్లెలో గురువారం సాయంత్రం జరిగిన ఈ విషాదకర ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని శ్రీవారినగర్‌లో నివాసమున్న తంబళ్లపల్లి మం డలం, బాలిరెడ్డిగారిపల్లి పంచాయతీ, దొడ్డికాడపల్లెకు చెందిన రామచంద్రారెడ్డి కుమా రుడు గణపతిరెడ్డి(40), మదనపల్లి అమ్మ చెరువు మిట్టలోని టైల్స్ షాపులో పని చేసే స్థానిక చంద్ర కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ మంజునాథ్(30)లు బైకులో బెంగళూరు బస్టాండ్‌కు సొంతపనిపై బయలుదేరారని తెలిపారు. స్కూటర్ మార్గమధ్యంలోని నీరు గట్టువారిపల్లె టమోటా మార్కెట్ యార్డు గేటు వద్ద రాగానే నీళ్ల ట్యాంకర్ ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వైద్యం అందించే లోపే ఇద్దరు మృతి చెందినట్లు తెలిపారు ఈ ఘటనపై ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తనయుని గెలుపునకు తండ్రి ప్రచారం

రామాపురం : రాయచోటి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి గెలుపునకు ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి మండలంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. మండలంలోని గువ్వల చెరువు, కసిరెడ్డిగారిపల్లె, కల్పనాయిని చెరువు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి తన కుమారుడు శ్రీకాంత్‌రెడ్డిని ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. కార్యక్రమంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ అధినేత సుబ్బారెడ్డి, ఇంతియాజ్, మహబూబ్‌బాషా, వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు , ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

వైసిపిలో 20 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-కలికిరి

మర్రికుంటపల్లి గ్రామపంచాయతీ మాజీ ఎంపిటిసి, ఎస్.జగన్నాథ్ కుమార్ కుటుంబ సభ్యులు, 20 కుటుంబాలు రాజం పేట పార్లమెంట్ సభ్యులు పి.వి.వెంకట మిథు న్‌రెడ్డి, పీలేరు నియోజక వర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఉమ్మడి రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మద్దిరాళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో టిడిపి నుంచి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దృష్టిలో పెట్టుకుని వైసిపిలో చేరి నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ చింతల రమేష్ కుమార్‌రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు రత్న శేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

నిస్సార్‌కు లారీ ఓనర్స్ అసోసియేషన్ మద్దతు

మదనపల్లి : మదనపల్లె లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు స్థానిక వైసిపి కార్యాలయంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్‌ను కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం జరిగే ఎన్నికలలో వైసిపి గెలుపునకు తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.సిఎం జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జగన్‌పై విశ్వాసంతో వైసిపికి మద్దతు తెలిపినట్లు చెప్పారు. సమావేశంలో మదనపల్లి లారీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపిని ఆదరించండి

నిమ్మనపల్లె : అభివృద్ధి చేసే టిడిపికి ఓటు వేసి ఆదరించి అరాచక పాలన సాగించిన వైసిపికి చరమగీతం పాడాలని మదనపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా పేర్కొన్నారు. గురువారం అగ్రహారం పంచాయతీలోని అగ్రహారం, చెరువుముందర పల్లె, చింతపర్తివారి పల్లె, పూలవాండ్లపల్లి, ఆర్పిరెడ్డిగారి పల్లె, రెడ్డివారిపల్లె, బండమీద పల్లెలో మాజీ ఎంపిపి రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. అభివృద్ధికి చిహ్నమైన టిడిపిని గెలిపించాలని కోరారు. రాష్ట్రం విడిపోయి అప్పులతో రోడ్డున పడ్డ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించడానికి చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు పుర్రా వెంకటరమణ, మాజీ ఎంపీపీ పారిజాత మల్లికార్జున, మాజీ సర్పంచ్ రమణ, నరేంద్ర, దేవేంద్ర రెడ్డి, మల్లప్ప, ఓబుల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, శ్రీపతి, జయన్న, విజయ్, మురళీమోహన్, సుధాకర, ఖాసిం ఖాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **RAKKASI DHANUNJAYA** (old name), S/O VENKAT REDDY RAKKASI , resident of D.No: 8-76A , near horticulture college , Anantharajupeta, Railway koduru, Annamayya dist. Pin: 516105. Andhra Pradesh. I have changed my name as **DHANANJAYA REDDY RAKKASI** (New name) S/o **VENKATA REDDY RAKKASI,** hereafter my name is known as **DHANANJAYA REDDY RAKKASI S/o VENKATA REDDY RAKKASI.**

FORMAT C-1

(for candidate to publish in Newspaper, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : PALLETI CHANDRA SEKHAR REDDY S/o PALLETI SOMAKONDA REDDY Door No. 3/166 – B, ESWARAMMA COLONY, KONDAPURAM, Y.S.R. DIST, 516444, ANDHRA PRADESH

Name of political party : Jaibhim Rao Bharat Party

Name of Election : Legislative Assembly Elections (MLA)

*Name of Constituency : JAMMALAMADUGU (131)

I, Palleti Chandra Sekhar Reddy, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

A) Pending Criminal cases

Sl.No.	Name of Court	Case No. and dated	Status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Pulivendula Police Station JFCM Pulivendula Accused – A4	FIR No. 198/2022 PRC No. 5/2023	Trail	Case was registered in Crime No. 198/2022 U/s. 323, 377, 376 – D, r/w 149 IPC & Sec. 18 (d) of the Transgender Persons (Protection of rights) Act, 2019 and registered the case and took up in investigation described in FIR copy, no information about the offence.

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court and date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	NA	NA	NA

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

ఎన్నికల ప్రచారంలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

- సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలో ఎర్రముక్కపల్లి 21వ డివిజన్ ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర్ కార్యదర్శి రామ మోహన్ మాట్లాడుతూ విభజన హామీలు అమలు కావాలన్నా, రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కావాలన్నా ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిజెపి, టిడిపి, వైసిపి, జనసేన రాష్ట్రానికి తీరని ద్రోహం చేశాయని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు భాగ్యలక్ష్మి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Format C-1
(For Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 22nd April, 2024 of Hon'ble Supreme Court in WP(Civil)No.536of2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate :RAGHAVAREDDY TUGUTLA, son of VENGAL REDDY TUGUTLA, D.No.2-64, Reddivari veedi, Peddajuturu Village, Vemula Mandal , YSR Kadapa -516349, ANDHRA PRADESH.

Name of Political Party : NAVARANG CONGRESS
{Independent candidates should write "Independent" here)
Name of Election : ASSEMBLY ELECTIONS 2024
Name of Constituency : 129-PULIVENDULA

I, RAGHAVA REDDY TUGUTLA (name of candidate), a candidate for the above mentioned election, declare for publication formation the following details about my criminal antecedents:

Pending Criminal cases

S.No	Name of Court	Case No and Dated	Status of Case(s)	Section (s) of acts concerned and brief description of offence(s)
1	IV Additional District and sessions Judge, Kadapa	SC.NO 97/ 2006	PENDING	U/Sections 147, 148, 324, 326,307,302 r/w 147 IPC and Section 27 of Arms Act Formed unlawful assembly armed with deadly weapons causing simple injuries and attempt on the murder, using fire arm of the armed guard weapon
2	II Class Megistrate, Pulivendula	Cr.No. 271/ 2021	PENDING	U/sections 188 ,269 IPC and section 51 (b) of DM Act B.Tech Ravi along with other accused violated Covid-19 norms on 28-08-2021 at 10.30 AM at RTC Bus stand circle Pulivendula
3	II Class Megistrate, Pulivendula	Cr.NO 136/2022	PENDING	U/S 143,341 IPC and 35 of IPC Obstructions with common intention

(B) Details about cases of conviction for criminal offences

S. No.	Name of Court& date(s) of Order(s)	Description of Offence(s)&	Maximum Punishment Imposed Punishment imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable
1	Not Applicable	Not Applicable	Not Applicable
1	Not Applicable	Not Applicable	Not Applicable

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

మొదటి నుంచి 'రాజంపేట' వాసికే...

చిత్తూరు జిల్లాకు రెండు సార్లే దక్కిన అవకాశం - ఈ సారి ఎవరిదో పీఠం

కడప-చిత్తూరు జిల్లాల్లోని ఏడు నియోజకవర్గాల్లో రాజంపేట పార్లమెంట్ స్థానం ఉంది. పార్లమెంట్ స్థానం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకూ స్థానిక నాయకులే ఇక్కడ ఎన్నికవుతూ వస్తున్నారు. గత 57 సంవత్సరాలుగా లోక్‌సభ స్థానాన్ని దక్కించుకునేందుకు చిత్తూరు జిల్లా వాసులు ఎదురుచూస్తూనే ఉన్నారు. ఇన్నేళ్ల కాలంలో ఆ జిల్లాకు చెందిన అభ్యర్థి ఒక్కరంటే ఒక్కరు కూడా విజయం సాధించలేకపోయారు. 2009లో జరిగిన పునర్విభజన కంటే ముందు రాజంపేట పార్లమెంట్ పరిధిలో కడప జిల్లాలోని రాజంపేట, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, రైల్వేకోడూరు నియోజకవర్గాలు ఉండేవి. పునర్వ్యభజన తర్వాత లక్కిరెడ్డిపల్లె రద్దయింది. అప్పట్లో కడప జిల్లాకు చెందిన మూడు నియోజకవర్గాలే రాజంపేట పరిధిలో ఉన్నాయి. చిత్తూరు జిల్లాలో మాత్రం పీలేరు, తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాలు ఉండేవి. పునర్విభజన తర్వాత పుంగనూరును చేర్చారు. ఇప్పుడు ఎక్కువ నియోజకవర్గాలు చిత్తూరు జిల్లావే ఉన్నాయి. అయినప్పటికీ ఆ జిల్లాకు చెందిన నాయకులు పెద్దగా పోటీ పడేవారు కాదు. 2009లో మాత్రం టిడిడి మాజీ చైర్మన్ ఆదికేశవులునాయుడు కుమారుడు శ్రీనివాసులు ప్రజారాజ్యం తరపున రాజంపేట పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయారు. 2014, 2019 ఎన్నికల్లో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. వీరిద్దరూ మినహా చిత్తూరు జిల్లాకు చెందిన నాయకులు ఎవరూ కూడా రాజంపేట పార్లమెంట్ బరిలో నిలువలేదు. ఎక్కువ మంది కడప జిల్లాకు చెందిన వారే పోటీ చేస్తూ విజయం సాధించారు. రాజంపేట పార్లమెంట్ జరిగిన ఎన్నికల్లో 14 సార్లూ కడప జిల్లా వాసులే ఎన్నికయ్యారు. రెండు పర్యాయాలు చిత్తూరు జిల్లాకు చెందిన ఒకే వ్యక్తి ఎన్నికయ్యారు. జిల్లాల విభజన తర్వాత రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రం చేస్తూ వైసిపి ప్రభుత్వం 2022 ఏప్రిల్‌లో ఏర్పడింది. కడప జిల్లాలో ఉన్న రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలతో పాటు చిత్తూరు జిల్లాలో ఉన్న మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాలను అన్నమయ్య జిల్లాలో చేర్చారు. పార్లమెంట్ పరిధిలో మాత్రం చిత్తూరు జిల్లాలో ఉన్న పుంగనూరును చేర్చలేదు. పార్లమెంట్‌కు మాత్రం ఈ నియోజకవర్గాన్ని చేర్చారు. ఈ మారు సిట్టింగ్ పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డి చిత్తూరు జిల్లా వాసిగా బరిలో ఉంటున్నారు. బిజెపి తరపున అన్నమయ్య జల్లాకు చెందిన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ తరపున తెలంగాణకు చెందిన ఎస్.కె.బాషిద్ పోటీ చేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో రాజంపేట లోక్‌సభ స్థానం ఎవరికి దక్కుతుందో వేచిచూడాల్సిందే.

రాజంపేట లోక్‌సభలో కడప జిల్లాదే పైచేయి

రాజంపేట లోక్‌సభకు ఎన్నికైన వారిలో కడప జిల్లా వారిదే పైచేయిగా ఉంది. 16 సార్లు ఎన్నికలు జరిగితే 14 మార్లు కడప జిల్లా వారు, రెండు పర్యాయాలు చిత్తూరు జిల్లాకు చెందిన వారు ఎన్నికయ్యారు. 1975లో రాజంపేటకు చెందిన టి.ఎస్.వి.రెడ్డి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1962లో పి.ఎల్.ఎన్.రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచారు. ఆయనది కూడా స్థానికుడే. 1967, 1971, 1977, 1980లో వరుసగా కాంగ్రెస్ తరపున విజయం సాధించిన పి.పార్థసారధి రైల్వేకోడూరుకు చెందిన వ్యక్తి. 1984లో తెలుగుదేశం తరపున రాయచోటికి చెందిన ఎస్.పాలకొండ్రాయుడు విజయం సాధించారు. 1989, 1991, 1996, 1998, 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించిన అయ్యన్నగారి సాయిప్రతాప్ రాజంపేటకు చెందిన వ్యక్తే. 1999లో మాత్రం రైల్వేకోడూరుకు చెందిన గునిపాటి రామయ్య తెలుగుదేశం తరపున పోటీ చేసి విజయం సాధించారు. 2014, 2019 ఎన్నికల్లో చిత్తూరు జిల్లాకు చెందిన పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి విజయం సాధించారు. రాజంపేట లోక్‌సభకు పోటీ చేసి ఓడిపోయిన వారిలో యశోదరెడ్డి, పి.తిమ్మారెడ్డి, బండారు రత్నసభాపతి, సి.రామచంద్రయ్య, పోతురాజు ప్రతాప్, ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డిలు కూడా కడప జిల్లాకు చెందిన వారే. ఇప్పటి వరకు 16 సార్లు రాజంపేటకు ఎన్నికలు జరగగా ఒక సారి స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. పది సార్లు కాంగ్రెస్, ఒక సారి కాంగ్రెస్ (ఐ), రెండు సార్లు తెలుగుదేశం, రెండు సార్లు వైసిపి అభ్యర్థులు విజయం సాధించారు. రాజంపేట లోక్‌సభకు అత్యధికంగా ఆరు సార్లు సాయిప్రతాప్, నాలుగు సార్లు పి.పార్థసారధి విజయం సాధించారు.

ప్రజాశక్తి - కడప డెస్క్

1957 నుంచి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వివరాలు

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప ప్రత్యర్థి	పార్టీ	మెజార్టీ
1957	టి.ఎన్.వి.రెడ్డి	కాంగ్రెస్	ఏకగ్రీవం		
1962	సి.ఎల్.ఎన్.రెడ్డి	ఇండిపెండెంట్	టి.ఎన్.వి.రెడ్డి	కాంగ్రెస్	17265
1967	పి.పార్థసారథి	కాంగ్రెస్	సి.ఎల్.ఎన్.రెడ్డి	ఇండిపెండెంట్	66549
1971	పి.పార్థసారథి	కాంగ్రెస్	యశోధరెడ్డి	ఎన్.సి.ఒ	180868
1977	పి.పార్థసారథి	కాంగ్రెస్	పి.తిమ్మారెడ్డి	బి.ఎల్.డి	54551
1980	పి.పార్థసారథి	కాంగ్రెస్	బి.ఆర్.సభాపతి	కాంగ్రెస్ (యు)	41401
1984	ఎస్.పాలకొండ్రాయుడు	టిడిపి	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్	117147
1989	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్	సి.రామచంద్రయ్య	టిడిపి	38423
1991	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్	ఎస్.పాలకొండ్రాయుడు	టిడిపి	162294
1996	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్	పోతురాజు ప్రతాప్	టిడిపి	50392
1998	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్	గునిపాటి రామయ్య	టిడిపి	47896
1999	గునిపాటి రామయ్య	టిడిపి	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్	27170
2004	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్	గునిపాటి రామయ్య	టిడిపి	77509
2009	ఎ.సాయిప్రతాప్	కాంగ్రెస్	రమేష్‌కుమార్‌రెడ్డి	టిడిపి	110377
2014	పి.వి.మిథున్‌రెడ్డి	వైసిపి	దగ్గుపాటి పురంధేశ్వరి	బిజెపి	174762
2019	పి.వి.మిథున్‌రెడ్డి	వైసిపి	డి.కె.సత్యప్రభ	టిడిపి	268284

మైదుకూరు అసెంబ్లీలో డిఎల్‌దే హవా

- 8 సార్లు పోటీ.. 6 సార్లు విజయం
- అత్యల్ప మెజార్టీ 28, అత్యధిక మెజార్టీ 33,358

ప్రజాశక్తి-చాపాడు



మైదుకూరు అసెంబ్లీ 1955వ సంవత్సరంలో ఏర్పడినప్పట్టి నుంచి జరిగిన ఎన్నికలలో డిఎల్ రవీంద్రారెడ్డి ఎక్కువ సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది తన హవా కొనసాగించారు. 1955 నుంచి ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుత ఎన్నికలతో కలిపి 15సార్లు అవుతాయి. అందులో ఎనిమిది సార్వత్రిక ఎన్నికల్లో డిఎల్ బరిలో నిలిచి ఆరు సార్లు విజయం సాధించారు. రెండు సార్లు మాత్రమే ఓటమి పాలయ్యారు.. 1978లో ఇండిపెండెంట్‌గా ఎన్నికల బరిలో నిలిచిన డిఎల్ రవీంద్రారెడ్డి తొలిసారి విజయం సాధించి మైదుకూరులో స్థానం సంపాదించుకున్నారు. ఆ తరువాత 1983, 1989, 1994, 2004, 2009 ఎన్నికల్లో విజయం సాధించారు. 1985, 1999 ఎన్నికల్లో పోటీలో నిలిచినప్పటికీ ఓటమిచెందారు. 2014 ఎన్నికల నుంచి ఆయన పోటీలో లేరు. 2019లో టిడిపి, వైసిపి పార్టీలో టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. లభించకపోవడంతో వైసిపికి మద్దతు తెలిపారు. 2024లో మాత్రం టిడిపికి మద్దతు తెలుపుతున్నారు. గెలుపొందిన వారిలో అత్యధిక మెజార్టీ, అత్యల్ప మెజార్టీ సాధించిన రికార్డు కూడా ఆయనకే సొంతం. 1978లో ఇండిపెండెంట్‌గా ఎన్నికలలో నిలిచి జనతా పార్టీ అభ్యర్థి ఎస్.చిన్ననాగిరెడ్డిపై 335 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1983లో పిఎన్ రెడ్డిపై 5067 ఓట్లు, 1989 ఎన్నికలలో రికార్డ్ స్థాయిలో 33,358 ఓట్ల మెజార్టీ సాధించారు. 1994లో కేవలం 28 ఓట్లతో మాత్రమే విజయం దక్కించుకున్నారు. 2004లో 7881 ఓట్ల మెజార్టీ, 2009లో 4361 ఓట్ల మెజార్టీ సాధించారు. 2014 ఎన్నికలలో టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌కు తన మద్దతు తెలిపినప్పటికీ గెలుపును అందించలేకపోయారు. తరువాత ప్రత్యేక్ష రాజకీ యాలకు దూరంగా ఉన్న డిఎల్ 2019 ఎన్నికలు దగ్గర పడినసమయంలో టికెట్ కోసం ప్రయత్నం చేసి భంగపడ్డారు. ఏడుసార్లు తాను పోటీ పడ్డ చిరకాల ప్రత్యర్థి ఎస్.రఘురామిరెడ్డికి 2019 ఎన్నికలలో తన మద్దతు తెలిపారు. 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌కు మద్దతు తెలియజేస్తున్నారు. 1978 నుంచి ఇప్పటి వరకు మైదుకూరు నియోజకవర్గంలో డిఎల్ హవా కొనసాగిస్తున్నారు.

నక్కలదిన్నె నుంచి ఆ ఇద్దరూ ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-చాపాడు



మండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామం నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు మైదుకూరు నియోజకవర్గానికి ఎన్నికయ్యారు. 1967లో కాంగ్రెస్ అభ్యర్థిగా శెట్టిపల్లె పెద్దనాగిరెడ్డి ఎన్నికలలో పోటీలో నిలిచి విజయం సాధించారు. తరువాత 1972లో ఎస్.పెద్ద నాగిరెడ్డి తిరిగి మైదుకూరు ఎమ్మెల్యేగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తరువాత 1985లో శెట్టిపల్లె రఘురామిరెడ్డి టిడిపి తరపున పోటీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలిచి విజయం సాధించారు. 1985 తరువాత ఏడుసార్లు జరిగిన ఎన్నికలలో రఘురామిరెడ్డి పోటీలో నిలుస్తున్నారు. 1999, 2014, 2019లో విజయం సాధించారు. ప్రస్తుతం వైసిపి తరుపున తిరిగి పోటీలో నిలుస్తున్నారు. 1978లో రఘురామిరెడ్డి తండ్రి ఎస్.చిన్ననాగిరెడ్డి కూడా జనతా పార్టీ తరపున పోటీలో నిలిచినప్పట్టికీ విజయం సాధించలేకపోయారు. 2024 ఎన్నికల్లోనూ శెట్టిపల్లె రఘురామిరెడ్డి పోటీలో నిలిచారు.



1972లో ఎంఎల్ఎగా శెట్టిపల్లె పెద్దనాగిరెడ్డి ఏకగ్రీవం

సాధారణంగా వార్డు మెంబర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసి స్థాయి వరకు గ్రామాలలో పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం మనం గమనిస్తుంటాం. పదవిలో ఉన్నవారు అకస్మాత్తుగా చనిపోతే వారి కుటుంబ సభ్యులపై సానుభూతితో కొన్ని ఎమ్మెల్యే స్థానాలను కూడా ఏకగ్రీవంగా మధ్యంతర ఎన్నికలలో చేస్తుంటారు. అయితే మైదుకూరులో మాత్రం అందుకు భిన్నంగా 1972లో జరిగిన ఎన్నికలలో చాపాడు మండలం నక్కలదిన్నె గ్రామానికి చెందిన శెట్టిపల్లె పెద్ద నాగిరెడ్డి (ప్రస్తుత మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పెద్దనాన్న) శాసనసభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంఎల్ఎగా ఏకగ్రీవం కావడం నాటి నుంచి నేటి వరకు కూడా జిల్లాలో రికార్డుగా ఉంది. ఏకగ్రీవం కాకముందు 1967లో కూడా ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎంఎల్ఎగా గెలుపొందారు. ఎమ్మెల్యేగా రాణించక ముందుకూడా ఆయన అఖిల భారత కాంగ్రెస్ సభ్యుడిగా, తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడిగా, రాష్ట్ర కాంగ్రెస్ సభ్యుడిగా పని చేశారు. ఓబాయపల్లె పంచాయితీ బోర్డు అధ్యక్షుడిగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మైదుకూరు పంచాయితీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు.

అచారక ప్రభుత్వాన్ని సాగనంపండి : మాధవి

ప్రజాశక్తి - కడప అర్బన్

పార్టీలోకి చేరిన వారితో మాధవి

అరాచక వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపుదామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి పిలుపునిచ్చారు. గురువారం సాయిపేటలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగులు, పట్టబద్రులు వైసిపికి ఓటు వేయలేదని గుర్తు చేశారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి తట్ట బుట్టా సర్దుకుని లండన్ వెళ్లేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. మోసాలు చేసిన ఫ్యాన్ గుర్తును పట్టుకుంటే షాక్ తగులుతుందని తెలిపారు. విద్యుత్ బిల్లు పేరుతో డబ్బులు నొక్కారని, పెన్షన్ కట్ చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే అమ్మ ఒడి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని చెప్పారు. . ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తారమని పేర్కొన్నారు. ఆడబిడ్డ నిధిని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని పేర్కొన్నారు. ఉచితంగా మంచినీటి కుళాయి కనెక్షన్ ఇస్తామని తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్, జనసేన కడప నియోజకవర్గ ఇన్చార్జి సుంకర శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలోకి వైసిపి యువ నాయకులు

నగరంలోని 32వ డివిజన్‌లో వైసిపి యువ నాయకులు వాహిద్, ఖలీద్, మహమ్మద్, జబ్బీర్, మస్తాన్, ఖలీల్‌ను కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మాధవి గురువారం కండువా కప్పి ఆహ్వానించారు. చేరికల కార్యక్రమంలో అరిపుల్లా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోనే మైనార్టీల సంక్షేమం సాధ్యపడుతుందని, ముస్లిం, మైనార్టీలు పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి చంద్రబాబు కట్టుబడి ఉంటారన్నది తెలిపారు. రంజాన్ తోఫాలు అందించి, ఇమామ్, మౌజర్లకు గౌరవ వేతనం, దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించారని ఆయన గుర్తు చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రద్దు చేసిందని పడ్డారు. ముస్లిం, మైనార్టీలు మేలు చేసిన పార్టీ, తెలుగుదేశం కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

వైసిపిలో 50 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-చెన్నూరు

మండలంలోని కొండపాక గ్రామానికి చెందిన శేషయ్య ఆధ్వర్యంలో గురువారం తెలుగుదేశం నుండి 50 కుటుంబాలు వైసిపిలో చేరాయి. కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి కండువా వేసి ఆహ్వానం చారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు తీరు వచ్చి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరుతున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ కులాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పథకాలకు ఆకర్షితులై పార్టీలో వారు చేరారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్, కొండపేట సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్, రఘురాం రెడ్డి, గుమ్మా. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, నాగిరెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లింగారెడ్డిపల్లెలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని లింగారెడ్డిపల్లె పంచాయతీలో వైసిపి మండల కన్వీనర్, జడ్పిటిసి అంకన్న గురివిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రచారం ముమ్మరంగా కొనసాగించారు. ఈ సందర్భంగా గురివిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ సుధాను, కడప పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎంపిపి బోధన బోయిన నారాయణ, మాజీ ఎంపిపి సుధా రామకృష్ణారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి, ఎంపిటిసి రమేష్, మాజీ సర్పంచు కొత్తపల్లి రంగారెడ్డి, మస్తాన్ రెడ్డి పాల్గొన్నారు.

కూటమితోనే అభివృద్ధి సాధ్యం

- టిడిపి రైల్వేకోడూరు ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రాష్ట్రంలో, నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే కూటమితోనే సాధ్యమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు దూకుడు పెంచారు. గురువారం చిట్వేలి, పుల్లంపేట, ఓబులవారిపల్లె మండలాలలోని పలు గ్రామాలలో రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు జనసేన అభ్యర్థి ఆరవ శ్రీధర్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్నో దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయని, అవి పరిష్కారం కావాలంటే రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్నారు. జనసేన అభ్యర్థి శ్రీధర్ యువకుడు విద్యావంతుడని అతనిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కోడూరు నియోజకవర్గంలో నాలుగు సార్లు గెలిచిన ఎమ్మెల్యే ఏమి అభివృద్ధి చేశారో చూపాలని ప్రశ్నించారు. కోడూరు పట్టణంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఉద్యాన రైతులు పండించిన పంటలు నిల్వ ఉంచేందుకు శీతల గిడ్డంగి అవసరమని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. ఇవన్నీ జరగాలంటే కూటమి అధికారంలోకి రావాల్సిందేనని పేర్కొన్నారు.

పెనగలూరులో సాయి వికాస్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ఎన్‌డిఎ కూటమిని ఓడించండి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

ప్రచారంలో సిపిఎం నాయకులు

మతోన్మాద బిజెపి, జన సేన కూటమిని, నిరంకుశ వైసిపిని ఓడించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి గురయ్య పిలు పునిచ్చారు. గురువారం మండలంలో ఇండియా వేదికలో భాగంగా సిపిఎం నాయకులు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిల, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాములును గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు బ్యాలెట్ ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి ఎలా ఓటు వేయాలో చూపించారు. సిపిఎం సభ్యులు గండి సునీల్‌కుమార్, రెబ్బ నరసింహ, కార్యకర్తలు భాస్కర్, బిగ్‌బాస్, రాజశేఖర్, చిన్నప్ప, రాజమ్మ, హరి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా కొత్త వారికి అవకాశం కల్పించండి

మాట్లాడుతున్న సురేష్‌బాబు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా ప్రజలు కొత్త వారికి ఒకసారి అవకాశం కల్పించాలని జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి సురేష్‌బాబు కోరారు. గురువారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ 2014 నుండి 2019 మధ్య ప్రొద్దుటూరు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓట్లు వేసి తనను గెలిపిస్తే ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజి, యూనివర్సిటీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, టెక్స్టైల్ యూనివర్సిటీ, ప్రొద్దుటూరులో సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రొద్దుటూరులో మొక్కలు నాటడంతోపాటు స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, నాలుగు లైన్స్ రోడ్డు, మైనారిటీ, బిసిల సంక్షేమానికి కృషి చేస్తానని వివరించారు.

ఇసి అనుమతిస్తే లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తాం

ప్రజాశక్తి - చక్రాయపేట

రోడ్ షోలో మాట్లాడుతున్న వైఎస్ అవినాష్‌రెడ్డి

ఎన్నికల కమిషన్ అను మతిస్తే 48 గంటల్లో వైఎస్సార్ ఆసరా, చేయూత, ఇబిసి నేస్తం వంటి పథకాల పెండింగ్‌లో ఉన్న డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయడానికి సిద్ధం గా ఉన్నామని కడప పార్లమెంటు స భ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి తెలి పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురు వారం ఆయన మండలంలోని సురభి గ్రామం నాగలగట్టుపల్లె, చక్రాయపేట, మహాదేవపల్లెల్లో రోడ్ షో నిర్వహించారు. వైసిపి మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి, జడ్పిటిసి శివప్రసాద్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మాధవి బాలకృష్ణ, ఆయా గ్రామాల ఎంపీటీసీలు వేదమూర్తి, ఇందుకూరు లీలావతి, మోహన్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాసులు, హర్షద్ బాషా, ఉరిమిండి శ్రీనివాసులు, డాక్టర్ కానాల రంజిత్ కుమార్ రెడ్డి, సాఫ్ట్వేర్ కానాల హర్షవర్ధన్‌రెడ్డి, దినేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు షో నిర్వ హించారు. వైఎస్ అవినాష్‌రెడ్డి, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎస్‌వి సతీష్‌కుమార్ రెడ్డి, డాక్టర్ భయ్యారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు సురేష్‌కుమార్ రెడ్డి, శేషారెడ్డి, మాజీ మం డల అధ్యక్షుడు రుక్మాంగదరెడ్డి, జెసిఎస్ లోమడ రామాంజనేయరెడ్డి, సమన్వయకర్త ఓబుల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం

ఖాజీపేట : రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, వైసిపి నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని బి.కొత్తపల్లి పంచాయతీలో గురువారం వైసిపి నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాలగిరి అశ్వనీకుమార్‌రెడ్డి, ఖాజీపేట అగ్రహారం సహకార సంఘం అధ్యక్షులు పి.వి.రాఘవరెడ్డి, వైసిపి మండల శాఖ అధ్యక్షులు దుగ్గిరెడ్డి మురళి మోహన్‌రెడ్డి, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి జి.నాగిరెడ్డి, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తాత గెలుపు కోసం మనవడు ప్రచారం

చాపాడు : వైసిపి మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి మనవడు (ఎస్.అశోక్‌కుమార్‌రెడ్డి కుమారుడు) సాకేత్‌రెడ్డి గురువారం సోమాపురం, మైత్రాయపల్లి గ్రామాల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతాయన్నారు. మళ్లీ రాబోయే రోజుల్లో పథకాలు అందాలంటే వైసిపిని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్ష్మమయ్య, సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, మాజీ సర్పంచ్ రామాంజనేయుల రెడ్డి, వైసిపి నాయకులు మహేశ్వర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, సుబ్బరామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మనవడు, సర్పంచ్, నాయకులు

FORMAT C-1

(for candidate to publish in Newspaper, TV)

Declaration about Criminal Cases

(As per the judgement dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **M.SHAJAHAN BASHA @ Mohammed Shajahan Basha**

Name of political party : **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024

Name of the Constituency : **164 - Madanapalle Assembly Constituency of Andhra Pradesh State**

I, **M.Shajahan Basha @ Mohammed Shajahan Basha** (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

Sl.No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	JFCM Court, Madanapalle	C.C. 696/18	Stay Petition Pending	1) U/s 427, 457, 360 IPC
2	JFCM Court, Madanapalle	C.C. 252/19	For appearance	2) U/s 160 IPC
3	JFCM Court, Madanapalle	C.C.398/22	For appearance	3) U/s 143, 147, 341
3	JFCM Court, Madanapalle	M.C.18/22	For appearance	4) U/s 151 CRPC
4	JFCM Court, Madanapalle	M.C.762/22	For service of Summons	5) U/s 143, 149, 269, 271, 290, 341 IPC, 3-EDA
5	JFCM Court Madanapalle	C.C. 762/22	For service of Summons	5) U/s 143, 149, 269, 271, 290, 341 IPC, 3-EDA
6	JFCM Court Madanapalle	C.C. 52/22	For service of Summons	5) U/s 151CRPC
7	JFCM Court Madanapalle	C.C. 6/24	For appearance	7) U/s 143, 341, 269, 271, 290 R/w 149 IPC 3 of DA
8	JFCM Court Madanapalle	C.C. 274/22	For service of Summons	8) U/s 143, 341, 188, 290 R/w 149 IPC
9	Principal Junior Civil Judge, Madanapalle / Judicial First Class Magistrate, Madanapalle	FIR No. 44/2022 of Nimma napalle P.S	Under Investigation Charge sheet not filed	U/s 188, 171 H IPC
10	Principal Junior Civil Judge, Madanapalle /Judicial First Class Magistrate, Madanapalle	FIR No.79/ 2023of P.S	Under U/s Investigation Charge sheet not filed	147, 148, 153, 307, 115, 109, 323, 324, 506 R/w 149

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court and date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	**NIL**	**NIL**	**NIL**

6(A) I have given full and update information to my political party about all pending criminal cases against me.

Sd/- M.Shajahan Basha @
Mohammed Shajahan Basha, MLA Contesting Candidate,
164 - Madanapalle Assembly Canstituency

ఆర్‌సిడిఎస్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - కొండాపురం

కొండాపురం ప్రభుత్వ వైద్యశాలలో గురువారం రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్‌సిడిఎస్) ఆధ్వర్యంలో గర్భిణులకు పోషకాహారం వడ్డించారు. ప్రభుత్వ డాక్టర్ సుజాత, ఆర్‌సిడిఎస్ ప్రయివేటు వైద్యులు సంఘం అధ్యక్షుడు ఎ. మహదేవ్‌రెడ్డి మాట్లాడుతూ గర్భిణులు వైద్యుల సలహా మేరకు క్రమం తప్పకుండా వేళకు సరైన ఆహారం, ఆకుకూరలు, పాలు, గుడ్డు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాయ లసీమ అధ్యక్షుడు భాను ప్రభంజనంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెల్లాల లింగేశ్వరరెడ్డి, సంఘం సభ్యులు దామోదర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం కార్యక్రమంలో ఆర్‌సిడిఎస్ సభ్యులు

మైదుకూరు : మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులు, రోగులకు గురువారం మాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా 150 మందికి అన్నదానం చేశారు. మైదుకూరు మూలబాట వీధికి చెందిన చెందిన స్వర్గీయ సుబ్బరాయుడు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. వాగ్దాడం శివ శంకర్, ఇల్లూరు రామమోహన్‌రెడ్డి, నాగయ్య, ఆటో సురేంద్ర, వైద్యాధికారి డాక్టర్ జ్యోష్ణ, సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆరోగ్యమిత్ర సుహాసిని, ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపికే మద్దతు : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రానున్న ఎన్నికల్లో ఎపి ఎంఆర్‌పిఎస్ మద్దతు వైసిపికేనని రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ తెలిపారు. ఆ మేరకు ఆయన గురువారం ఆయన స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ బిజెపి మరోసారి గెలిస్తే రాజ్యాంగానికి కూడా విఘాతం కలిగే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు నాగభూషణం మాదిగ, బాల లక్ష్మయ్య మాదిగ, శివరాం మాదిగ, తిరుమలయ్య మాదిగ, బాలయ్య మాదిగ, మనోహర్ మాదిగ, నరసింహులు మాదిగ, ఈశ్వరవర్మ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు వైసిపితోనే సాధ్యం

ప్రజాశక్తి - చాపాడు

అయిదేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే వైసిపి తిరిగి అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే ఎస్.రఘురామి రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నెర్రవాడ గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు వైసిపి ప్రభుత్వ హయాంలో లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ సమక్షంలో టిడిపి నుంచి చల్లా గంగాధర్, చిన్న గంగన్న, వెంకటరమణ, గంగయ్య, పిట్టి కాశీ విశ్వనాథ్, నరసింహులు వైసిపిలో చేరారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్ష్మయ్య, నారాయణరెడ్డి, బాల నరసింహారెడ్డి, ఓబుల్‌రెడ్డి, సివి సుబ్బారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రమణయ్య, ప్రసాద్, ఓబులేష్, శ్రీనువాసులరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సమక్షంలో వైసిపిలో చేరిన నాయకులు

గురజాలలో టిడిపి ప్రచారం

సింహాద్రిపురం : ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఓటరు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మురళి యాదవ్ కోరారు. గురువారం మండలంలోని గురజాల ఎస్సీ కాలనీలో బ్యాలెట్ నమూనాతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, పార్లమెంటు అభ్యర్థిగా భూపేష్‌రెడ్డి పోటీ చేస్తున్నారని, వారిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శివ, అంకన్న, ఖుషి, రమణ పాల్గొన్నారు.

మఠంలో హుండీ కానుకల లెక్కింపు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి మఠంలో హుండీ కానుకలను గురువారం లెక్కించారు. భక్తులు సమర్పించిన కానుకలు వెండి 186 గ్రాములు, బంగారం 10 గ్రాములు, నగదు రూపంలో రూ.18,36,161స్వామివారికి సమర్పించారు. కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరాచారి, మఠం పూర్వపు మఠాధిపతులు పూజ్యశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి పెద్ద కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి, కుటుంబ సభ్యులు, మఠం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - చక్రాయపేట

220 కె.వి.చక్రాయపేట సబ్‌స్టేషన్ నుండి వెలువడే 33కె.వి.చక్రాయపేట ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 08:15 నుండి 12:15 వరకు (ఎల్‌సి) తీసుకోనున్నట్లు ఎఇఇ ప్రవీణ్‌కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. చక్రాయపేట, మహాదేవపల్లి, కె.రాజుపల్లి, కె.ఎర్రగుడి సబ్‌స్టేషన్ల నుంచి విద్యుత్ వెలువడే గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

ఐటిఐలో దరఖాస్తుల స్వీకరణకు నేడు ఆఖరు

ప్రజాశక్తి -చక్రాయపేట

2024-2025 విద్యా సంవత్సరానికిగాను చక్రాయపేట ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ప్రవేశాలకు శుక్రవారం సాయంత్రంలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కళాశాలలో నేరుగా సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

నేత్రదానం అంధులకు చూపునిస్తుంది

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

నేత్రదానం చేయడం వల్ల ఇద్దరు అంధులకు చూపు వస్తుందని స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు ముమ్మెల రాజు తెలిపారు. స్థానిక పార్నపల్లి రోడ్‌లోని సిండికేట్ బ్యాంకు సమీపంలో తలుపుల సరోజమ్మ గురువారం మరణించడంతో, ఆమె కుమారుడు రవిచంద్ర బాబు, కుమార్తెలు రమాదేవి, ప్రభావతి, కోడళ్లు ఉమాజ్యోతి మృతురాలి నేత్రదానానికి అంగీకరిస్తూ రాజుకు సమాచారమిచ్చారు. టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి పార్థీవదేహం నుంచి కార్నియాలను సేకరించి హైదరాబాద్ డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు మళ్లీ ఈ లోకాన్ని చూడాలి.. అంధులకు చూపునిచ్చి మరణం తర్వాత కూడా ఈ ప్రపంచాన్ని చూడాలని తలిస్తే కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన అనంతరం 99665 09364 లేదా 70932 04537నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు నేత్రదానంపై ప్రతి కుటుంబం అవగాహన కలిగి ఉండాలన్నారు. నేత్రదాన కార్యక్రమాన్ని కుటుంబ సంప్రదాయంగా అలవరచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతలు తెలిపింది.

కార్నియాలను వైద్య సిబ్బందికి అందిస్తున్న కుటుంబ సభ్యులు

FORMAT C-1
(for candidate to publish in Newspaper, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : Alle Prabhavathi W/o Alle Bala Nagi Reddy Door No. 3/82, Dhannawada Village, Mylava ram Mandal, Vaddirala PO, YSR District, Andhra Pradesh

Name of political party : **INDIPENDENT**

Name of Election : Legislative Assembly Elections (MLA)

*Name of Constituency : JAMMALAMADUGU (131)

I, Alle Prabhavathi, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

A) Pending Criminal cases

SI.No.	**Name of Court**	**Case No. and dated**	**Status of case(s)**	**Section(s) of Acts concerned and brief description of offence(s)**
1	PS Mylavaram, YSR District (SC/ST Court – Cum IV Additional District Judge, Kadapa.)	FIR No. 88/2022 ; Pending	Trail	Sections 342, 506, 354(B), 324 r/w 34 I.P.C. and Sections 3(1), (e), (r), (s) of SC, ST (POA) Act, 2015 Complainants allege that they belong to SC/ST community, and they were restrained/ confined and beaten with wooden sticks suspecting that they had stolen plastic items from one Mafira's factory premises while being abused in the name of their caste in vulgar language.

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court and date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	NA	NA	NA

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

మాట్లాడుతున్న రవిశంకర్

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటు అనేది హక్కు మాత్రమే కాదని మన బాధ్యతని తెలిపారు. చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు వేయడం మన హక్కు అని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.అన్ని పార్టీ అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత, స్వేచ్ఛాయుత, శాంతియుతమైన పోలింగ్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రతలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఓటర్లు ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి

రాయచోటి: ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్భయంగా ఓటు వేయాలని ఎన్నికల నిఘా వేదిక కో-ఆర్డినేటర్ ఆర్.రవిశంకర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కొత్తపేటలోని కార్యాలయంలో కన్వీనర్, కో-కన్వీనర్ రవిశంకర్, కదిరయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 13న జరిగే సాధారణ ఎన్నికలలో ప్రజలుప్రజాస్వామ్య బద్ధంగా, నిర్భయంగా ఓటు వేయాలని కోరారు. కో-ఆర్డినేటర్ రవిశంకర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల నిఘా వేదిక గత ఇరవై సంవత్సరాల నుంచి స్వచ్ఛందంగా పనిచేస్తూ ఓటర్లను చైతన్యం చేస్తూ ఎన్నికలలో అక్రమాలు లేకుండా ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, డబ్బు ,మద్యం ఇతర బహుమతులను తీసుకోకుండా ప్రజలను చైతన్యవంతులను చేస్తోందని అన్నారు. న్యాయవాది నిరంజన్ మాట్లాడుతూ ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే టోల్ ఫ్రీ 1950కి తెలిపారు. కార్యక్రమంలో చంద్రాయుడు,రమణ పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-కలికిరి

స్థానిక కలికిరిలో కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రియ వ్యవసాయంలో కషాయాల తయారీ గురించి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె కో-ఆర్డినేటర్ జి.ఎస్.పాండురంగ మాట్లాడుతూ రైతులు పండించే పంటల్లో పురుగులు తెగుళ్ళ నివారణ కొరకు వివిధ రసాయనిక మందులు విచక్ష రహితంగా పిచికారి చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల్లో రసాయనిక అవశేషాలు ఉండడం వలన వాటిని తీసుకోవడం ద్వారా మన ఆరోగ్యానికి హాని కలుగుతుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించే పంటలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా దృఢంగా ఉండగలమని వివరించారు. ఈ కార్యక్ర మంలో రైతులకు వివిధ కషాయాల తయారీ ఎలా చేసుకోవాలి, ఏ విధంగా ఉపయో గపడతాయో క్షుణంగా వివరించారు. సాకిరేవుపల్లి గ్రామంలోని జి.వినోద్‌కుమార్ తాను సేంద్రీయ వ్యవసాయం

మాట్లాడుతున్న కెవికె కో-ఆర్డినేటర్ పాండురంగ

ద్వారా పండిస్తున్న వరిలో విధంగా లాభం పొందుతున్నారనేది వివరి ంచారు. రైతులకు కెవికెలో ఉన్నటువంటి నర్సరీలో మామిడి అంటు మొక్కలు ఎలా తయారు చేసుకోవాలి, వానపాముల ఎరువు తయారీ, గొర్రెలు కోళ్ల పెంపకం గురించి వివరించారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

బీబీ అయేషాకు డాక్టరేట్

ప్రజాశక్తి-చిన్నమండెం

ఆయేషా

మండలంలో మల్లూరు గ్రామంలో నివాస మున్న వ్యవసాయ కుటుంబానికి చెందిన అబ్దుల్ కరీం, హసీనా దంపతుల కుమార్తె ఆయేషాకు ఎస్‌వి యూనివర్సిటీ ఉర్దూ విభాగంలో డాక్టరేట్ పొందారు. ప్రొఫెసర్ ఎం. అమీనుల్లాహ్ మార్గదర్శనంలో 'దక్షిణ భారత దేశంలో ఉర్దూ నవలలు-1960 తరువాత' అనే అంశంపై తమ పరిశోధన గ్రంధాన్ని సమర్పించారు. ఈ మేరకు యూనివర్సిటీ నిబంధనల ప్రకారం నిర్వహించిన వైవాను విజయవంతంగా పూర్తి చేయడంతో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ డాంల్లా నాయక్ ఆమెకు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. జి. బీబీ అయేషా యూని వర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఇంటిగ్రేటెడ్ ఎం.ఎ.ఉర్దూ, ఎంఫిల్‌ను పూర్తి చేశారు. ఈమెకు డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు.

ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-రామాపురం

ఓటర్లకు సంబంధించిన ఓటర్ల స్లిప్పులు ఆయా ఓటర్లకు వెంటనే చేర్చాలని రామాపురం ఎన్నికల అధికారి రాజశేఖర్ చెప్పారు. గురువారం మండల కేంద్రమైన రామాపురం లోని తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఓ ల సమావేశం నిర్వమించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఎల్‌ఓల పరిధిలో ఉన్న ఓటర్లకు ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల స్లిప్పులు ఇదివరకే చేరాయని వాటిని సంబంధిత ఓటర్లకు అందజేసి వారి దగ్గర సంతకాలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాహుల్ పర్యటనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రాయచోటి

కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి అల్లా బకష్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా శనివారం కడప నగరానికి వస్తున్నాని తెలిపారు. జిల్లాలోని జిల్లా వివిధ విభాగాల అధ్యక్షులు, మహిళ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులంతా విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. రాహుల్ గాంధీతోనే దేశ సమైక్యంగా ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో మహమ్మద్, అలీ ఖాన్, జిల్లా డిసిసి సెక్రెటరీ సయ్యద్ అలీ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు, మంజునాథ, ఎస్‌సిసెల్ అధ్యక్షుడు, హకీమ్, సలీమ్ పాల్గొన్నారు.

డిప్లమా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-రాయచోటి

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో డిప్లమా కోర్సులకు ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా హ్యాండ్లూమ్స్, టెక్స్‌టైల్స్ అధికారి శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి జిల్లా వెంక టగిరిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ 53 సీట్లకు, తమిళనాడులోని సేలంలో 12 సీట్లకు, కర్ణాటకలోని గడగ్‌లో 3 సీట్లకు మూడు సంవత్సరాల డిప్లమా కోర్సుకు ప్రవేశం కొరకు జూన్ 1వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థతలు పదవ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని, జూలై 1 నాటికి బిసి లేదా జనరల్ కేటగిరి వారికి 15 నుంచి 23 సంవత్సరాల వయసు కలిగి ఉండాలి. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి 25 సంవత్సరాలు మించరాదని తెలిపారు. లాటరల్ ఎంట్రీ ఇంటర్మీడియట్ ఎంపిసి, ఇంటర్మీడియట్ టెక్స్‌టైల్, ఐటిఐ కోర్సులలో ఏదైనా ఒక దానిలో ఉత్తీర్ణులైన వారికి నేరుగా డిహెచ్‌టిటి కోర్సులో రెండవ సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు www.iihtvgr.com వెబ్ సైట్‌ను లేదా 08625-295003, 9399936872 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పోలింగ్ బూత్‌లు పరిశీలన

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

రాయచోటి నియోజకవర్గంలో శిబ్యాల గ్రామంలో పట్టణ సిఐ సుధాకర్‌రెడ్డి , పోలీసు సిబ్బంది గురువారం పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న కారణంగా పోలింగ్ బూత్‌ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జంగకుండా, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుటకు పోలీస్‌శాఖ అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. ఎరవైన నిబంధనలు అతిక్రమించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమ ఓటు హక్కు ను శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించు కోవాలని కోరారు.

నరసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని భువనగిరి పల్లెలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆలయ ధర్మకర్తల మండలి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ధ్వజారోహణ కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమై 24న కల్యాణం, 25న వసంతోత్సవంతో ముగియనున్నాయని తెలిపారు. కడప, అన్నమయ్య జిల్లాల నుండి అశేషంగా తరలివచ్చే భక్తాదులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పూల హరిప్రసాద్, కావేరి గారి వెంకటరమణ, కంబాయిగారి సుబ్బ నరసింహులు, నామాల రాజశేఖర్, మన్నేరు లక్ష్మీనరసయ్య, కొమ్మూరు సుబ్బ నరసయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం 'సుగవాసి'

నందలూరు :మండలంలోని పోత్తపి, చింతకాయపల్లి, గ్రామ పంచాయతీలలో గురువారం రాజంపేట టిడిపి అభ్యర్థి సుగువాసి బాల సుబ్రమణ్యం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోదుగుల పెంచలయ్య, గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

కలకడ :వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరల ముఖ్యమంత్రి కావాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ ఆధ్వర్యంలో బాటవారిపల్లి పంచా యతీలో విస్తృత ప్రచారం చేశారు. ఎస్‌టి కాలనీ, బాటవారిపల్లి, బిసికాలనీ, నీలప్ప గారిపల్లిలో ప్రచార నిర్వహించి వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. రవికుమార్, రవీంద్ర, ఉదయభాస్కర్,మల్లికార్జున పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం :'దాసరిపల్లి'

పెద్దమండ్యం : తంబళ్లపల్లి నియోజక వర్గం అభివృద్ధే తన లక్ష్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలో వివిధ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివగుపల్లి సర్పంచ్ వాసవి టిడపిలో చేరారు. అనతరం శివపురం సిద్దవారం, సి.గొల్లపల్లి రామనాయిక్, తండా పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

టిడిపి గెలుపు అభివృద్ధికి మలుపు

రామసముద్రం : టిడిని గెలుపు అభివృద్ధికి మలుపు అని మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎగువ దళితవాడ, కరణాలవీధి ,సత్రంవీధి ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సూపర్ సిక్స్ కరపత్రాలు ప్రజలకు వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీరాములు, కృష్ణంరాజు,చిన్నుస్వామి, రాజేష్ స్వామి శివశంకర్ పాల్గొన్నారు.

FORMAT C-1

Declaration about Criminal Cases

Name and Address of candidate : **Y. MAHESH REDDY,S/o Y. RAMAKRISHNA REDDY, 34 Years, resident of Door No. 14-19-1, Pyarampalli (V), Jarravaripalli (P), Vayalpad (M), Annamayya District, A.P**

Name of the political party : **INDEPENDENT**

(Independent candidates should write "Independent" here)

Name of the Election : **LEGISLATIVE ASSEMBLY ANDHRAPRADESH – 2024**

Name of the Constituency :**163–PILERU ASSEMBLY CONSTITUENCY**

I, Y. MAHESH REDDY, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antcendents :

Pending Criminal cases

Sl.No.	Name of Court	Case No. and date	Status of case(s)	brief description of offence(s)
1	In the Court of the Assistant Sessions Judge Court, Piler	SC/53/ 2017	307, 326, 324	For Arguments

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
1	NIL	NIL	NIL

Y. MAHESH REDDY